ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
బుధవారం | 15 మే , 2024 | పేజీలు : 03

## స్ట్రాంగ్ రూమ్స్ వద్ద మూడంచెల భద్రతా వ్యవస్థ



వివరాలు మెయిన్‌లో

# దేశంలో ఇండియా కూటమిదే అధికారం

### ప్రజాస్వామ్య పరిరక్షణ కాంగ్రెస్ పార్టీతోనే

### రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క





**ప్రజాపక్షం/కాటారం :** దేశంలో ఇండియా కూటమి అధికారం దక్కించుకోబో తోందని ప్రజాస్వామ్య పరిరక్షణ కాంగ్రేస్ పార్టీతోనే సాధ్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క అన్నారు.మంగళవారం మండలంలోని రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్వంత గ్రామమైన ధన్వాడ లో దత్తాత్రేయ స్వామి ఆలయ మూడవ వార్షికోత్సవంలో పాల్గొన్నారు. సందర్భంగా ధన్వాడ గ్రామానికి చేరుకున్న ఉప ముఖ్యమంత్రి భట్టిని దుద్దిళ్ల శ్రీను బాబు శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఇక్కడికి విచ్చేసిన ప్రముఖులు మల్లు భట్టి విక్రమార్క,మంత్రి శ్రీధర్ బాబు,ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్,ఎంఎల్ఏ లు విజయరమణా రావు,మక్కాన్ సింగ్,ప్రేమ్ సాగర్ రావు,గండ్ర సత్యనారాయణరావులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.డిప్యూటి ముఖ్యమంత్రితో పాటు ఎంఎల్ఏ లను స్వామి వారి శేష వస్త్రా లతో మంత్రి శ్రీధర్ బాబు సత్కరించారు.అనంతరం అర్చకులు స్వామి వారి తీర్థప్ర సాదాలు అందించారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రేస్ పార్టీ 12 నుండి 14 పార్లమెంట్ సీట్లను గెలుస్తుందని అన్నారు.దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ ఉండాలంటే కాంగ్రేస్ పార్టీతోనే సాధ్యమని ప్రజలు కాంగ్రేస్ పార్టీని విస్వశిస్తున్నా రని అన్నారు.దేశ ప్రజలు తమ ఓటు ద్వారా స్పష్టమైన తీర్పు ఇస్తారని అన్నారు.దేశంలో అల జడి సృష్టించడానికి కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నాయని వాటిని ప్రజలు ఓటుతో బుద్ధి చెబుతారని అన్నారు.దేశ ప్రజల సంపదను కాపాడేది కాంగ్రేస్ పార్టీ మాత్రమే అని ఇది ప్రజలు గుర్తుంచుకోవాలని అన్నారు. కాంగ్రేస్ పార్టీ ప్రజల పక్షాణ నిలబడి ప్రజలకు కావలసిన సంక్షేమ పథకాలను అందిస్తుం దని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు స్వగ్రామంలో దత్తాత్రేయుని వార్షికోత్సవంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఏ గడ్డం వివేక్, మక్కాన్ సింగ్, గండ్ర సత్యనారాయణ రావు,కార్పోరేషన్ చైర్మెన్లు ఐత ప్రాకాష్ రెడ్డి, కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, మహాదేవపూర్ ఎంపిపిలు పంతకాని సమ్మయ్య, రాణీబాయి కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరంగల్ పార్లమెంట్ స్థానంలో

# 68.86 శాతం పోలింగ్

### జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



**ప్రజాపక్షం/వరంగల్ ప్రతినిధి :** వరంగల్ పార్లమెంట్ స్థానంలో 68.86 శాతం పోలింగ్ నమోదు అయినట్లు వరంగల్ జిల్లా కలెక్టర్, వరంగల్ పార్లమెంట్ ఎన్నికల అధికారి పి. ప్రావీణ్య తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ మాట్లాడుతూ మొత్తం పార్ల మెంట్ నియోజకవర్గం పరిధిలో 18,24,466 మంది ఓటర్లకు గాను 12,56,301 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగిం చుకున్నారని తెలిపారు.అలాగే వరంగల్ పార్లమెంట్ స్థానంలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా పరిశీలిస్తే స్టేషన్ ఘన్‌పూర్‌లో 78.77 శాతం,పాలకుర్తిలో 71.43 శాతం,పరకాలలో 76.86 శాతం,వరంగల్ పశ్చిమలో 52.68 శాతం, వరంగల్ తూర్పులో 65.08 శాతం, వర్ధన్నపేటలో 72.24 శాతం, భూపాలపల్లిలో 67.71 శాతం ప్రజలు తమ ఓటు సక్కును వినియోగించుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా అందరి సహకారంతోనే ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణ జరిగిందని, పోలింగ్ సాఫీగా ముగిసిందని తెలి పారు.పోలింగ్ సక్రమంగ, సజావుగా నిర్వహించడంలో జిల్ల యంత్రాంగానికి సహకరించిన ఓటర్లకు, ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. పోలింగ్ నిర్వహణలో భాగస్వాములైన యంత్రాంగాన్ని అనినందించారు.అలాగే సహకరించిన రాజకీయ పార్టీ ప్రతినిధు లకు, ఎన్నికల సమాచారం ఎప్పటికప్పుడు ప్రచార మాద్యమాల ద్వారా చేరవేసిన మీడియా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా ఖేడ్ ఎంఎల్ఎ పట్లోళ్ల సంజీవరెడ్డికి జన్మదిన వేడుకులు

### శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ్మా



**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి :** రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి దామో దర్ రాజనర్సింహా నారాయణఖేడ్ నియో జకవర్గ పర్యటనలో భాగంగా మనోర్ మండలంలోని బోరంచ గ్రామంలో ఉన్న ప్రముఖ ఆద్యాత్మక కేంద్రం నల్ల పోచమ్మ, దేవాలయాన్ని సందర్శిం చారు. పోచమ్మ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నారాయణ ఖేడ్ శాసన సభ్యులు పట్లోళ్ల సంజీవరెడ్డి జన్మది నాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహా శాసన సభ్యులు సంజీవరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఇవిఎం యంత్రాలు గీతం యూనిర్సీటీలో ఏర్పాటు



3లో

## కమలాపూర్ పిహెచ్‌సిలో రక్తదాన శిబిరం



**ప్రజాపక్షం/కమలాపూర్ :** కమలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో 12 మంది రక్తదానం చేయడం జరిగిందని పరకాల బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వరుణ్ తెలిపారు. కమలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగరాజ్ తో పాటు మండలానికి చెందిన పలువురు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన వారిని సిహెచ్‌సి సూపరిండెంట్ డాక్టర్ నరేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో హెడ్ నర్సింగ్ ఆఫీసర్ జ్యోతి, రాజ్, ల్యాబ్ టెక్నిషియన్ చందు, ప్రశాంత్ పాల్గొన్నారు.

## కెయు పరిశోధకురాలు వసుధకు డాక్టరేట్

**ప్రజాపక్షం/హన్మకొండటౌన్ :** కాకతీయ విశ్వవిద్యాలయం మైక్రో బయాలజి విభాగం పరిశోధకురాలు ఎం.వసుధకు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎస్ నర్సింహాచారి డాక్టరేట్ ప్రకటించారు.డాక్టర్ వసుధ జెనెటిక్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఆఫ్ టమాటో విత్ ఎట్ ఎన్‌ఫీఆర్‌ఐ జినీ టూ కన్వెర్ రెసిస్టెన్స్ టూ ఫంగల్ డిసీజెస్ అనే అంశంపై విభాగ సహాయ ఆచార్యులు డాక్టర్ పి. వెంకటయ్య పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేశారు. హన్మకొండకు చెందిన డాక్టర్ వసుధను ఈ సందర్భంగా పలువురు బోధన,బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

## సాన్ మేరియా విద్యార్థికి జిల్లా ప్రథమ స్థానం

**ప్రజాపక్షం/జనగామటౌన్ :** జనగామ జిల్లా కేంద్రంలోని సాన్‌మేరియా సీనియర్ సెకండరీ పాఠశాల సీబీఎస్‌ఈ 10వ తరగతి ఫలితాలలో జిల్లా ప్రథమ ర్యాంకు ఎల్ రఘువర్షిణీ సాధించడం జరిగింది. ఈ ఫలితాలలో పాఠశాలలోని విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగింది. పాఠశాల రెండవ ర్యాంక్ ఎం సాత్విక, మూడవ ర్యాంక్ ఎం ఐశ్వర్యలు ఉత్తీర్ణత సాధించారు. ఈ ఫలితాలలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థి, విద్యార్థినులను పాఠశాల డైరెక్టర్ తుమ్మ జగన్ మోహన్‌రెడ్డినీరజ, పాఠశాల ప్రిన్సిపల్ ఆంటోని, మేనేజర్ బి మధు, కోఆర్డినేటర్లు, పాఠశాల అధ్యాపక బృందం అభినందించారు. ఈ విజయానికి సహకరించిన తల్లిదండ్రులకు వారు అభినందనలు తెలిపారు.

## రోగులకు పాలు పండ్లు పంపిణీ



**ప్రజాప్రక్షం/గార్ల :** గార్ల మండల కేంద్రంలో ఎస్సి కార్పోరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి పుట్టినరోజు వేడుకలను కాంగ్రేస్ పార్టీ నాయకులు అభిమానులు ఘణంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం నాడు రోగులకు పాలు పండ్లు పంపిణి చేశారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఏఎంసీ చైర్మన్



**ప్రజాపక్షం/గజ్వేల్ :** జాలిగామ గ్రామానికి చెందిన కోయడ నీరజకు గుండెనోప్పి రావడంతో మృతి చెందగా, చిన్న వయస్సులో మృత్యువాత పడటం పట్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేస్తూ, సానుభూతి ప్రకటించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతురాలికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆలాగే అదే గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ కమిటీ మాజీ అద్యక్షులు గౌటి బిక్షపతి పక్షవాతంతో బాధపడుతుండగా, పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. పార్టీ కార్యకర్త మాచపురం సామి అనారోగ్యంతో బాధపడుతుండగా, వారిని కూడా పరామర్శించి పార్టీ అండగా ఉంటుందని పేర్కొంటూ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ పార్టీ పటిష్టంగా అవతరించినదని, ఇందుకు కార్యకర్తలే కారణమని అన్నారు. వారి కష్టం, శ్రమతోనే పార్టీకి పునాది ఏర్పడుతుందని చెప్పారు. కార్యకర్తల సంక్షేమం కోసం రూ.2 లక్షల ప్రమాద భీమా కల్పిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అశోక్ రావు, మండల ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, మాజీ సర్పంచ్ శివయ్య, బాల్ నర్సయ్య, రాజేశ్వర్ రెడ్డి, ఏఎల్ఎస్ఓ పంతులు, నర్సింలు గౌడ్, నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మురళి, యాదగిరి, శ్రీను, కొముురయ్య, నర్సింలు, ఎల్లం, శంకర్, నర్సింలు, అనిల్ గౌడ్, శ్రీకాంత్, మధు, శ్రీనివాస్, మహేష్, భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌డిఎఫ్‌లో వృత్తి విద్యా కోర్సులు ప్రారంభం

**ప్రజాపక్షం/పర్వతగిరి :** మండలంలోని కల్లెడ గ్రామంలోని ఆర్‌డీఎఫ్ వనిత అచ్యుతా పాయ్ విద్యాలయ జూనియర్ కళాశాలలో ఈ విద్యా సంవత్సరం నుంచి వృత్తి విద్యా కోర్సులు ప్రారంభించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ జనార్దన్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంఎల్‌టీ, ఎంపీహెచ్‌డబ్లూ/ఏఎన్ఎం(ఎఫ్), ఈటీ సీఎస్‌ఈ కోర్సులను ఈ విద్యా సంవత్సరం ప్రారంభిస్సున్నట్లు తెలిపారు. కావున పదో తరగతి పాస్, ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థులు ఈ కోర్సులకు అప్లై చేసుకోవచ్చన్నారు. ఈ కోర్సులు రెండేళ్లు పాటు చదవాలన్నారు. ఎంఎల్‌టీ పూర్తయిన విద్యార్థులు సొంతంగా ల్యాబ్ స్థాపించి స్వయం ఉపాధి పొందవచ్చన్నారు. ప్రభుత్వ, మెడికల్ కళాశాల, కార్పోరేట్ హాస్పిటల్, డెంటల్ కళాశాల, క్లినికల్ ల్యాబ్ నందు ఉద్యోగం పొందవచ్చన్నారు. ఎంపీహెచ్‌డబ్ల్యూ ఏఎన్ఎం(మహిళ): పూర్తి చేసిన విద్యార్థులు ప్రభుత్వ, ప్రయివేటు, కార్పోరేట్ హాస్పిటళ్లలో నర్సు ఉద్యోగం పొందవచ్చన్నారు. బీఎస్సీ నర్సింగ్ కూడా పూర్తి చేసుకోవచ్చన్నారు. కావున మండలంలోని విద్యార్థులు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9949383450, 9959301913 నంబర్లకు సంప్రదించాలన్నారు.

## మృతుని కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/మంగపేట :** మంగపేట మండలం తిమ్మంపేట లో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆదేశాల మేరకు జిల్లా సీనియర్ నాయకులు తాటి కృష్ణయ్య ఆధ్వర్యంలో తిమ్మంపేట గ్రామంలో గల బీసీ కాలనీలో ఇటీవల రెడ్డి నారాయణ తల్లి నర్సమ్మ (75)మరణించగా వారి నిరుపేద కుటుంబానికి 50 కేజీల బియ్యం నిత్య అవసర సరుకులు ఆర్థిక సహాయం చేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి పార్టీ కార్యకర్తలకు పార్టీ ఎప్పుడుఅండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మంపేట బిఆర్ఎస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులు ఎగ్గడి అర్జున్ దంతనపల్లి నరేందర్ గాదె శ్రీనివాసాచారి, కోరం సంతోష్, కోరేం మోహన్ రావు, శానం నరేందర్, ముప్పారపు సందీప్, కేక్కెం జగదీష్, జిమిడి నాగేష్, లోడీగా మధుకర్, భూక్య రతన్ సింగ్, ఎర్రంసింగ్ వెంకయ్య, భీమ్ సింగ్, పెద్ద మల్ల కొండలరావు, మద్దిరాల నరసింహమూర్తి, దుర్గం సోమయ్య, కొండ ముసిలి అమిలి చంద్రం, మోహన్ రావు, దుర్గం శీను, బాబు, చిన్నపెల్లి సమ్మయ్య, గ్రామ సోషల్ మీడియా ఇంచార్జ్ పూజారి సతీష్ పాల్గొన్నారు.

## రైలు కింద పడి యువకుడు ఆత్మహత్య



**ప్రజాపక్షం/సంగెం :** రైలు కింద పడి యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మంగళవారం మండలంలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. సంగెం మండలం కుంటపల్లి గ్రామానికి చెందిన కలకొండ మహేందర్(28) ఏటూరునాగారంలో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఓటు వేయడం కోసం తన స్వగ్రామమైన కుంటపల్లికి వచ్చి ఓటు వేశాడు. కాగా మృతుని తల్లిదండ్రులు లేకపోవడం, పెళ్లి కాకపోవడంతో మద్యానికి బానిసై జీవితంపై విరక్తి చెంది చింతలపల్లి రైల్వే గేటు సమీపంలో మహేందర్ రైలు కింద తలపెట్టి ఆత్మహత్య పాల్పడ్డాడు. ఈ ప్రమాదంలో మహేందర్ తల, మొండెం చెల్లాచెదురుగా పడిపోయాయి. దీంతో ఆ ప్రాంతమంతా భయానకంగా మారింది. ఈ విషయం తెలుసుకున్న రైల్వే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. కాగా గత మూడు నాలుగేళ్ల నుంచి చింతలపల్లి రైల్వే గేటు సమీపంలో సుమారు 10 మంది వరకు ఇక్కడే ఆత్మహత్యకు పాల్పడటం గమనార్హం.

## నారాయణఖేడ్ ఆర్‌డిఒపై చర్యలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్ :** ఉపాధ్యాయులపై లాఠీ చార్జ్ చేయించిన నారాయణఖేడ్ ఆర్డీఒపై చర్యలు తీసుకోవాలని యుటిఎఫ్ సిద్దిపేట జిల్లా ప్రధానకార్యదర్శి వెంకట్ కిరణ్ డిమాండ్ జేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఉద్యోగులకు నిబంధనల ప్రకారం రెమ్యూనరేషన్ చెల్లించాలని ఆడిగినందుకు ఉపాధ్యాయులపై పోలీసులతో లాఠీ చార్జీ చేయించాడాన్ని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ పెడరేషన్ తీవ్రంగా ఖండించింది. దినికి బాధ్యులైన ఆర్డీఒ, పోలీసులపై చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ఒకే రకమైన రెమ్యూనరేషన్ ఇవ్వాలని , పిఒ, ఎపిఒలకు రోజుకు రూ.600, ఒపిఒలకు రూ.400 రాష్ట్ర ప్రభుత్వం జిఒ నెం,691ని ఈనేల 11న విడుదల చేసిందని, ఆ ఉత్తర్వుల ప్రకారం మెదక్, నియోజకవర్గం పరిధిలోని మెదక్, నర్సాపూర్, సిద్దిపేట, గజ్వేల్ నియోజకవర్గంలో వేర్వేరుగా డబ్బులు చెల్లించడంతో దినిపై ప్రశ్నించినందుకు యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి లక్ష్మారెడ్డి, ఇతర ఉపాధ్యాయులపై ఆర్డీఒ ఆదేశాల మేరకు పోలీసులు విచక్షణా రహితంగా లాఠీచార్జీ చేసి ఉపాధ్యాయులను గాయపరిచిన సంఘటనపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనాల ప్రకారం ప్రశ్నించిన ఉపాధ్యాయులపై దౌర్జన్యం చేసిన ఆర్డీఓ, పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ జేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జగదేవ్‌పూర్ మండల అధ్యక్షులు శివుడు, ప్రధానకార్యదర్శి రాజనర్సింలు, రాంచంద్రం, కృష్ణ, ప్రవీణ్‌కుమార్, మహబూబ్ పాష పాల్గొన్నారు.

## రోడ్డు ధ్వంసం.... రైస్‌మిల్ యజమానిపై చర్యలు



**ప్రజాపక్షం/కమలాపూర్ :** కమలాపూర్ మండలంలోని మర్రిపల్లి గూడెం నుంచి మర్రిపల్లి కి వెళ్ళే ప్రధాన రహదారి సమీపంలో ఉన్న రైస్‌మిల్ కు వచ్చి వెళ్ళే భారీ వాహనాల వల్ల ప్రధాన రహదారి గుంతల మయంగా మారి వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని, వెంటనే అర్అండ్‌బి అధికారులు స్పందించి రైస్‌మిల్ యజమానిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు తెలిపారు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం. ఆ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన రైస్ మిల్ వల్ల భారీ వాహనాలు తరచుగా వస్తున్నాయని, దీంతో రోడ్డు ధ్వంసమై ఆ ప్రాంతంలో గుంతలు ఏర్పడడంతో మర్రిపల్లి, వెంకటేశ్వర పల్లి పలు గ్రామాలకు వెళ్ళే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే అధికారులు స్పందించి రోడ్డు మరమ్మత్తులు చేపట్టి శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

## శీ భద్రకాళి దేవాలయంలో 16న ఆర్య వైశ్యల రదోత్సవం

**ప్రజాపక్షం/హన్మకొండటౌన్ :** పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 16 గురువారం రోజున భద్రకాళి దేవస్థానంలో భద్రకాళి భద్రేశ్వర శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలలో భాగంగా పట్టణ ఆర్య వైశ్య సంఘం ద్వారా నిర్వహిస్తున్న రథోత్సవం నిర్వహిస్తున్నట్లు పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు గుండా ప్రకాష్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కుంకుమార్చన తో పాటు మధ్యాహ్నం అన్నదానం నిర్వహిస్తామని నగరంలోని ఆర్యవైశ్యులందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మాజీ మేయర్ గుండా ప్రకాష్ రావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోనుపునూరి వీరన్న, మల్యాల వీరమల్లయ్య, అయిత గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## 16 నుంచి పలు ఎక్స్‌ప్రెస్ రైళ్ల రద్దు



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** మూడో లైన్ పనుల సందర్భంగా ఈనెల 16 నుంచి పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లు రద్దు కానున్నట్లు ప్రయాణికులు గమనించాలని రైల్వే అధికారులు తెలిపారు. కాగా క్యాన్సలైజేషన్ అయిన రైళ్లలో పుష్ పుల్ ఏప్రిల్ 29 నుంచి ఈనెల 22 వరకు, గోల్కొండ ఈనెల 16 నుంచి 22 వరకు, ఇంటర్ సిటీ 16 నుంచి 22 వరకు రద్దు అయినట్లు, కృష్ణా ఎక్స్‌ప్రెస్ 16 నుంచి 22 వరకు మూడో రైల్వే లైన్ పనుల సందర్భంగా వేరే మార్గం నుంచి నడుపుతున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. అలాగే రాత్రి సమయంలో నడిచే ఎక్స్‌ప్రెస్ రైళ్లు యదావిధిగా నడుస్తున్నట్లు తెలిపారు. కావున ప్రయాణికులు గమనించి తమ ప్రయాణాలు కొనసాగించాలన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ



**ప్రజాపక్షం/రఘునాథపల్లి :** మండలంలోని జాఫర్‌గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బద్దుల ఎల్లయ్య మంగళవారం మృతిచెందగా సమాచారం అందుకున్న కాంగ్రెస్‌పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కావటి భాస్కర్ యాదవ్ గ్రామానికి చేరుకొని ఎల్లయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతుని కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. పరామర్శించిన వారిలో ఏదునూరి గట్టేశం, ఏదునూరి సమ్మయ్య, కర్నె అశోక్, కావాటి రవి, పెండ్లి రవి, కమలాకర్, శాగ శ్రీను, కుర్ర రాజేష్, కావటి కారెన్న, శాగ రవి, గట్టయ్య తదితరులున్నారు.

# పెళ్లి రోజు మాతృమూర్తి పులిమామిడి బాగమ్మకు పాదాభివందనం



**ప్రజాపక్షం/ సదాశివపేట :** పెళ్లి రోజు సందర్భంగా పులిమామిడి రాజు ముదిరాజ్ తన మాతృమూర్తి అయిన పులిమామిడి బాగమ్మకు పాదాభివందనం చేసి ఆశీర్వచనాలు తీసుకున్నారు. పులిమామిడి రాజు ,మమత, సధాశివపేట పట్టణంలోని శ్రీరేణుక ఎల్లమ్మ ఆలయ ప్రాంగణంలో పులిమామిడి రాజు మమత దంపతులు 18వ పెళ్లి రోజు వేడుకలు తన కుమారుడు పులిమామిడి మనోజ్ , కుమార్తె మధు , సీఎంఆర్ యువసేన ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పెళ్లి రోజు సందర్భంగా రేణుక ఎల్లమ్మ తల్లికి దంపతులు ఇద్దరు కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. తదుపరి పీఎంఆర్ యువసేన సభ్యులు అందరూ కలిసి వారికి శాలువాతో సన్మానించి కేక్‌ను కట్ చేయించి వేడుకలను ఘనంగా నిర్వహించారు . తరువాత దంపతులిద్దరు పీఎంఆర్ తల్లి గారైన పులిమామిడి బాగమ్మ ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా భాగమ్మ మాట్లాడుతూ తన కొడుకు ఇంకా పెద్ద స్థాయిలో ఉండి ప్రజలకు మరింత సేవచేయాలన్నారు. తన ఆశయం నెరవేరేవరకు కష్టపడాలని సూచించారు. తన కొడుకు ఎప్పటికి ప్రజల మద్యలో ఉండాలని కోరుకుంటాడని, ఇంత మంచి కొడుకుని నాకు ప్రసాదించిన ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ నా జన్మ ధన్యమైందని తన సంతోషాన్ని వ్యక్త పరిచారు. తరువాత ఆలయ ప్రాంగణంలో భక్తులందరికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో దేవాలయం అధ్యక్షులు తంగడపల్లి, మనోహర్ గౌడ్, పీఎంఆర్ యువసేన నాయకులు రాగం అనిల్ కుమార్, గుణాకర్, ఆనంద్, తాలెల్మ రాము ,ఆటో సంగన్న, నాగరాజు, ప్రవీణ్ కుమార్, లక్ష్మ మ్మ, రాణి , మాదవి, శశికళ ,సోమశంకర్, మిత్రులు విష్ణు, విట్టల్, నర్సిములు బాల్‌రాజ్ మౌలాన్ పాల్గొన్నారు.

## మెదక్ పార్లమెంటులో గులాబీ జెండా ఎగరడం ఖాయం

### సంగారెడ్డి ఎంఎల్ఎ చింతాప్రభాకర్

**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి :** మెదక్ పార్లమెంటులో గులాబీ జెండా ఎగరడం ఖాయమని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతాప్రభాకర్ ధీమా వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి మద్దతుగా పని చేసిన కార్యకర్తలకు ,నాయకులకు ,ప్రజాప్రతినిధులకు హృదయపూర్వక దన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్యారంటీల అమలులో విఫలమైన కాంగ్రెస్ పై ప్రజల్లో ప్రత్యేకత మొదలైందన్నారు. బీఆర్ఎస్ కు ఎంపీ ఎన్నికలో అత్యధిక ఎంపీ స్థానాలు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే బీఆర్ ఎస్ శాతం పెరుగుతుందన్నారు. లక్ష మెజార్టీతో మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి విజయం సాదిస్తారన్నారు. ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ కార్యకర్తలనుబెదిరించారు. బీఆర్ఎస్ కార్యకర్తలు బెదిరింపులకు జంకలేదన్నారు. కాంగ్రెస్ టైమ్ పాస్ రాజకీయాలు చేస్తుందన్నారు. ప్రజల దృష్టి మలించడానికి కాంగ్రెస్ టైమ్ పాస్ రాజకీయాలు చేస్తుందని విమర్శించారు.

## శైలేందర్‌కు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘన సన్మానం



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** ఏరియా సర్వే ఆఫీసర్ గా ప్రమోషన్ పై మణుగూరు వెళుతున్న శైలేందర్ కుమార్ ను ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రెటరీ మోటపలుకుల రమేష్ ఆధ్వర్యం శాలువ తో ఘనంగా సన్మానించారు. మంగళవారం భూపాలపల్లి ఏరియా కేటీకే5 ఇంక్లైన్ ఘని అవరణం లో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ ఎండి అసిఫ్ పాషా, పిట్ సెక్రెటరీ దోర్నాల తిరుపతి, వర్కమెన్ ఇన్స్పెక్టర్ పి.నారాయణ మూర్తి, కె.రాజేందర్, సర్వేయర్ అసిస్టెంట్ పిట్ సెక్రెటరీ పాల్గొన్నారు.

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** వరంగల్ జిల్లాలోని ప్రముఖ దేవస్థానం భద్రకాళి అమ్మవారిని మంగళవారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, ఆయన కూతురు అనన్యరెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ.. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

## నేడు అమ్మవారి ఆవిర్భావోత్సవ వేడుకలు...

**ప్రజాపక్షం/శివ్వంపేట :** మండల కేంద్రంలో వెలసిన శ్రీబగలాముఖీ శక్తిపీఠంలో నేడు బుధవారం రోజున వైశాఖ శుద్ధ అష్టమి పురస్కరించుకొని ఉదయం 9:30 గంటలనుండి బగలాముఖీ అమ్మవారి ఆవిర్భావమును పురస్కరించుకొని, వేద పండితులు బ్రహ్మశ్రీ గంగవరం ఆంజనేయశర్మ, ఆలయస్థానార్చకులు బింద సంతోష్ కుమార్ శర్మ సారథ్యంలో పూర్ణకుంభజలంలో బగలా అష్టోత్తర శతనామమంత్ర, హరిద్రార్చన, పీతాంబరా, శ్రీబగలాముఖీ పూర్ణకలశపూజ, శ్రీబగలాముఖీ అమ్మవారికిపూర్ణకుంభ,హరిద్రార్చిత,స్వర్ణజల,అభిషేక మహోత్సవములను అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించేందుకు బగలాముఖీ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు అన్నిరకాల ఏర్పాట్లు పూర్తి చేశారు. అత్యంతవైభవముగా,రమణీయంగా,కన్నులపండుగగా జరుగనున్న విశేషపూజకార్యక్రమాలతో పాటు అమ్మవారికి దివ్యమైన అలంకరణ,మహానీరాజనము కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లన్ని పూర్తయ్యాయి.

అమ్మవారి భక్తులందరు కూడ ఈమహత్తరమైన, అరుదైన, హరిద్రాభిషేక, పూజాకార్యక్రమాలలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని బగలాముఖీ ట్రస్ట్ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

## రెండు లక్షల మెజారిటీతో వెంకటరామిరెడ్డిదే విజయం



**ప్రజాపక్షం/కౌడిపల్లి :** పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్ రామ్ రెడ్డి 2 లక్షల మెజారిటీతో గెలుపొందడం ఖాయమని మండల టిఆర్ఎస్ యూత్ నాయకులు గాదె మల్లేశం అన్నారు. మంగళవారం రోజు మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల యువత నాయకులు గాదె మల్లేశం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, రెండు లక్షల మెజారిటీతో మెదక్ బిఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన సంక్షేమ అభివృద్ధి పథకాలు రైతు బంధు రైతు, రైతు బీమా, 24 గంటల ఉచిత కరెంటు, మిషన్ భగీరథ, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి మంచి నీరు, వృదులకు వితంతువులకు వికలాంగులకు పింఛన్లు కెసిఆర్ కిట్టు, కల్యాణ లక్ష్మీ, షాదీ ముభారక్, దళిత బంధు, బీసీ బంధు, ఇలాంటి మరెన్నో సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రవేశపెట్టి మన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల హృదయాల్లో నిలిచిపోయారని ప్రజలు బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి వెంకటరామిరెడ్డి ఆదరించి భారీ మెజారిటీతో గెలిపించుకోవడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## నర్సంపేటలో గేదెల దొంగతనం

**ప్రజాపక్షం/ నర్సంపేట :** గేదెల దొంగతనం చేస్తుండగా స్థానికులు పట్టుకోని స్థంభానికి కట్టేసి పోలీసులకు అప్పగించిన సంఘటన పట్టణంలోని సర్వాపురంలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నర్సంపేట పట్టణం సర్వాపురం 5వ వార్డులో సోమవారం అర్ధరాత్రి నలుగురు గుర్తు తెలియని వ్యక్తులు ఇళ్లలో చొరబడి ఇంటి ఆవరణలో ఉన్న గేదెలను, దూడలను దొంగతనం చేస్తుండగా అలజడికి గ్రామస్తులు లేవడంతో వారిని దొంగలు పరారౌతుండగా గ్రామస్తులు వెంబడించి ఒక మహిళ పట్టుకోని స్థంభానికి కట్టేశారు. అనంతరం మరో ముగ్గురి కోసం వెతికిన ఆచూకి లభించలేదు. మంగళవారం ఉదయం పోలీసులకు సమాచారం అందించి మహిళను పోలీసులకు అప్పగించినట్లు గ్రామస్తులు తెలిపారు. గతంలో కూడా గేదెలు, దూడలు సైతం ఇంటి ఆవరణలో కట్టేసి ఉన్నవి మాయమైన సందర్భాలు కూడా ఉన్నాయని చెప్పారు.

దీనిపై పోలీసులు స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## నియంతృత్వ, మతోన్మాద శక్తులకు వరంగల్‌లో చోటు లేదు

**ప్రజాపక్షం/హన్మకొండ ప్రతినిధి :** వరంగల్,మహబూబాబాద్ పార్లమెంట్ స్థానాలకు జరిగిన ఎన్నికలలో వామ పక్షాల మద్దతుతో పోటీ చేసిన ఇండియా కూటమి అభ్యర్దులు భారీ మెజారిటీతో విజయం సాధించబోతున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం హన్మకొండ బాలసముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో తక్కళ్లపల్లి శ్రీనివాస రావు మాట్లాడుతూ ఈ ఎన్నికలు ప్రజాస్వామ్య వాదులకు, మతోన్మాదులకు మద్య జరిగాయని, విప్లవాలకు, వామపక్ష శక్తులకు నిలయమైన ఉమ్మడి వరంగల్ జిల్లాలో మతోన్మాదులకు చోటు లేదని ప్రజలు మరోసారి నిరూపించారని అన్నారు. ప్రజల అభివృద్ధి పట్టించుకోకుండా, యువకులకు,రైతులకు, మహిళలు, విద్యార్థులకు ఏం చేశారో చెప్పకుండా కేవలం మత పేరుతో,కులం పేరుతో ప్రజలను రెచ్చగొట్టి ఓట్లు దండుకోవాలని చూసే వారికి ఈ ఎన్నికలు ఒక గుణపాఠం అని అన్నారు. రాష్ట్ర విభజన సమయంలో పేర్కొన్న హామీలైన కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు పరిశ్రమ, పారిశ్రామిక కారిడార్ లాంటి హామీలు అమలు చేయకుండా కేంద్రంలోని బీజేపి ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు. మోడీ ప్రభుత్వం పదేళ్ల కాలంలో ఉమ్మడి వరంగల్ జిల్లాను నిర్లక్ష్యం చేసిందని, అందుకే ఈ ఎన్నికలలో ప్రజలు బీజేపికి గుణపాఠం చెప్పే తీర్పు ఇవ్వనున్నారని అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యా,గ రక్షణ కోసం, నియంతృత్వాన్ని ఓడించేందుకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికీ దన్యవాదాలు తెలిపారు. ఈ విలేఖరుల సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కరుణాకర్ పాల్గొన్నారు



## కార్పోరేట్ కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం/వరంగల్ :** 2024/25 విద్యా సంవత్సరాని గాను కార్పోరేట్ కళాశాల ప్రవేశానికి పదో తరగతిలో 7.0జీపీఏ, ఆపైన సాధించిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని వరంగల్ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి భాగ్యలక్ష్మీ పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, పిహెచ్‌సీ, మైనార్టీ విద్యార్థులకు సంబందించిన దృవపత్రాలతో http:///.telanganaepass.cgg.gov.in సంబంధిత వెబ్‌సైట్ లో ఈనెల 30వ తేదిలోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించిన విద్యార్థులు మాత్రమే అర్హులని పేర్కొన్నారు. జూన్ 3వ విద్యార్థుల ఎంపిక, జూన్ 6న విద్యార్థుల దృవపత్రాల పరిశీలన జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## లక్ష మెజారిటీతో నీలం మధుదే విజయం



**ప్రజాపక్షం/కౌడిపల్లి :** పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెదక్ అభ్యర్థి నీలం మధు లక్ష మెజార్టీతో గెలుస్తారని బీసీ సెల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం 6 గ్యారంటీలను కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి పూర్తిగా అమలు చేశారని ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించి రాష్ట్రంలో అధికారంలో తెచ్చారని, రాహుల్ గాంధీ ప్రధాని చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త గ్రామంలలో మెదక్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధును గెలుపునకు పనిచేశారని వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. లక్షకు పైగా మెజారిటీతో నీలో మధు గెలుపొందడం ఖాయమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మెదక్ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆయన స్పష్టం చేశారు.

## జాతీయ స్థాయిలో... అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన శయన

**ప్రజాపక్షం/గజ్వేల్ :** మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ సెయింట్ మేరీస్ విద్యార్థిని పల్లె శయన జాతీయస్థాయిలో ప్రతిభ కనబరిచారు. సోమవారం ప్రకటించిన సీబీఎస్‌ఈ పదవ తరగతి ఫలితాలలో సెయింట్ మేరీస్ విద్యానికేతన్ లో చదువుతున్న పల్లె శయన 500 మార్కుల గాను 487 మార్కులు సాధించి జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని కరస్పాండెంట్ ఇన్నారెడ్డి పేర్కొన్నారు. ఆలాగే సహస్ర వర్షిని 466, శాస్త్రల యశస్విని 459 మార్కులు సాధించారని, పదవ తరగతిలో 63 మంది విద్యార్థులు పరీక్ష వ్రాయగా, 62 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపల్ విజయ్ పాల్ రెడ్డి తెలిపారు. జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పల్లె శయనను , అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన సహస్ర వర్షిని మరియు యశస్విని పాఠశాల కరస్పాండెంట్ ఇన్నారెడ్డి అభినందిస్తూ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఇవీఎం యంత్రాలు గీతం యూనిర్సిటీలో ఏర్పాటు

### కలెక్టర్ క్రాంతి వల్లూర్

**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి :** జహీరాబాద్ నియోజకవర్గ జనరల్ అబ్జర్వర్ గోపాల్ జి తివారి సమక్షంలో జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కలెక్టర్ క్రాంతి వల్లూర్ ఈవీఎం యంత్రాలను స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరిచి స్ట్రాంవ రూమ్‌లకు సీల్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం లోకసభ స్థానానికి సోమవారం జరిగిన ఎన్నికల పోలింగ్‌కు సంబందించిన ఈవీఎం మిషన్లను గీతం యూనిర్సిటీలో ఏర్పాటు చేసిన స్ట్రాంగగ్ రూమ్‌లో భద్రత పరచి ప్రటిష్ట నిఘా భద్రత మద్య ఉంచినట్లు తెలిపారు. సీసీ కెమెరాలు, మూడు అంచల భద్రత స్ట్రాంగ్ రూమ్ వద్ద ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జహీరాబాద్ నియోజక వర్గ జనరల్ అబ్జర్వర్ గోపాల్ జీ తివారి సమక్షంలో స్ట్రాంగ్ రూమ్‌లకు సీల్ వేసి భద్రపరిచడం జరిగిందన్నారు. ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌లకు సీఆర్పీఎఫ్ పోలీస్ సిబ్బంది రౌండ్ దిక్లాక్ నిరంతర పర్యవేక్షణ చేస్తారన్నారు. జహీరాబాద్ లోకసభ నియోజకవర్గ పరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్ వారిగా 13 జుక్కల్ (ఎస్సీ) 15ఎల్లారెడ్డి, 16కామరెడ్డి, 35 నారాయణఖేడ్ , 36, అందోల్ (ఎస్సీ) జహీరాబాద్ (ఎస్సీ) అసెంబ్లీ సెగ్మెంట్ల ఈవీఎం యంత్రాలను స్ట్రాంగ్ రూమ్‌లలో సీల్ వేసి పటిష్ఠ భద్రతను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి కలెక్టర్ జేతేశ్, ఏ పాటిల్ అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ ,మాధురి తదితరులు పాల్గొన్నారు.